క్లుప్తంగా

హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన



శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన, వర్తక సంఘం నూతన కార్యాలయ ప్రారంభోత్సవం, జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తూ వారి ఆశయాలను భవిష్యత్తు తరాలకు తెలియజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, వైస్‌ఎంపీపీ మంజుల, సర్పంచ్ నరసింహారెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్, పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటుకు స్థలం పరిశీలన

వట్‌పల్లి(అందోల్): వట్‌పల్లిలో 50 పడకల ఆస్పత్రి ఏర్పాటుకోసం అందోల్ ఆర్డీఓ పాండు రెవెన్యూ అధికారులతో కలిసి వట్‌పల్లిలోని సర్వేనెంబర్ 10లో ఉన్న ప్రభుత్వ భూమిని బుధవారం పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దారు శంభిరెడ్డి, మాజీ ఎంపీపీ పత్రి విఠల్, కోఆప్షన్ సభ్యులు కుత్బోద్దీన్, మాజీ సర్పంచ్ సంగారెడ్డి ఉన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించండి



ఐఐటీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

కంది(సంగారెడ్డి): ఐఐటీ హైదరాబాద్‌లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ఐఐటీ డైరెక్టర్ మూర్తిని కోరారు. బుధవారం ఐఐటీ అధికారులను కలిసి ఉద్యోగ అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐఐటీలో నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి మొదటి ప్రాధాన్యతగా వారి అర్హతను గుర్తించి ఉగ్యోగాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా సంగారెడ్డి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఐఐటీలో ఉపాధి కల్పించేందుకు అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణగౌడ్, మండల నాయకులు చైల్వేరి ప్రభాకర్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీర్ హనుమాన్ శిఖర ప్రతిష్ఠాపన

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని మలపాడ్ గ్రామంలో బుధవారం వీర్ హనుమాన్ శిఖర ప్రతిష్ఠాపనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న, ఎంపీటీసీ సంతోష్‌గౌడ్, సత్యనారాయణ, నాయకులు అమరేందర్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల జహీరాబాద్ సంఘం క్యాలెండర్‌ను పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి పటేల్ రాజేందర్‌రావు, కోశాధికారి రమేష్‌బాబు, నాయకులు బస్వరాజ్, నారాయణరెడ్డి, మహబూబ్ ఘూరి, శ్యామెల్, చంద్రశేఖర్, నర్సింగ్‌రావు, విజయలక్ష్మి, మోజెస్, ఇబ్రహీం, తాజోద్దీన్, మారుతిరావు, రాచయ్య పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నారాయణఖేడ్: అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 45మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి పథకం చెక్కులను బుధవారం పంపిణీ చేశారఅన్ని వర్గాల ప్రజలు ఆరు గ్యారంటీ పథకాలతో లబ్ది పొందనున్నారని తెలిపారు.



జిన్నారం: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నీలం లత, నాయకులు



నారాయణఖేడ్: సావిత్రిబాయి పూలే వేషధారణలో విద్యార్థులు



సంగారెడ్డి అర్బన్: మాట్లాడుతున్న తారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్



రామచంద్రాపురం: మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

అణగారిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే



జహీరాబాద్: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్: సావిత్రిబాయి పూలే జీవితం ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చదువు నిషేధించబడిన కాలంలో విద్య ప్రాముఖ్యతను గుర్తించి చదువు నేర్పిన గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. బీఆర్‌ఎస్ నాయకులు నరేష్, బొగ్గుల సంగమేశ్వర్, బండి మోహన్, శివప్ప, మిథున్ రాజ్, షకీల్, గణేష్, చంద్రయ్య, లక్ష్మీకాంత్, శ్రీనివాస్, రత్నం, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

నీలం లత ఆధ్వర్యంలో...

జిన్నారం(పటాన్‌చెరు): సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా నేత నీలం లత ఆధ్వర్యంలో బుధవారం జిన్నారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. మాదారం గ్రామంలో యువజన నేత అంబదాసు ఆధ్వర్యంలో పూలే జయంతి ఘనంగా నిర్వహించారు.

నారాయణఖేడ్‌లో...

నారాయణఖేడ్: మండల పరిధిలోని జూకల్ శివారులోని మహత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకులంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులు సావిత్రిబాయి, జ్యోతిబాయిపూలే వేషధారణలతో ప్రదర్శించిన నాటికలు ఆకట్టుకున్నాయి. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు, సీఐటీయూ నాయకులు చిరంజీవి, కేవీపీఎస్ నాయకులు రమేష్, కిరణ్, బీరప్ప, గౌతంరాజు పాల్గొన్నారు.

తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

సంగారెడ్డి అర్బన్: సావిత్రిబాయి పూలే జయంతిని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మునిపల్లి : సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో...

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ.. అనేక అవమానాలను ఎదుర్కొని మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయులు రాజాకుమారి, అనితా రెడ్డి, సాయిలీల, జ్యోతి, మురళీధర్, రాజు, కేటి నాయక్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



జోగిపేట: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాగభూషణం, అధికారులు

గుండ్లమాచ్నూర్ గ్రామంలో...

హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని గుండ్ల మాచ్నూర్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనికుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయమోళ్ల నర్సింగ్‌రాజ్ ఆ సంఘం గ్రామ ఉపాధ్యక్షుడు కృష్ణ, నాయకులు శివయ్య, సాయి, నరేష్, దేవమ్మ, నిర్మల, శోభ, ప్రవళిక, చంద్రకళ, అక్షిత పాల్గొన్నారు.

జోగిపేటలో...

జోగిపేట(అందోల్): సావిత్రిబాయి పూలే జయంతిని జోగిపేటలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ నాగభూషణం, బీఆర్‌ఎస్ నాయకులు చాపల వెంకటేశం, శంకరయ్య, దుర్గేష్, ఎర్ర సాయిలు, లక్ష్మణ్, సత్యం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నచల్మెడ గ్రామంలో...

మునిపల్లి(అందోల్): మండల పరిధిలోని చిన్నచల్మెడ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.కవిత, ప్రవీణ్, మీనాక్షి, స్వప్న, దత్తుగౌడ్, శ్రీధర్, నిఖిల్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...

జోగిపేటలోని ఎస్సీ హాస్టల్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్, జిల్లా కార్యదర్శి శేకమ్మ, నాయకులు రజిత, కల్పన, అర్చన, అఖిల, శ్రీజ, అనుష, నవనీత తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో వక్తృత్వ పోటీలు

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్‌లోని రంజోల్ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కుమార్‌స్వామి, హెచ్‌ఓడీ శ్రీనివాస్, అధ్యాపకులు పెంటారెడ్డి, అనూష, సుధాకర్, సుధీర్, నాగరాజు, భాస్కర్, ప్రత్యూష, ధనలక్ష్మి, రాజు, సుమలత, ప్రవీణ్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



ఉపన్యాసం ఇస్తున్న విద్యార్థి

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పటాన్‌చెరు టౌన్: గురుకులాల్లో 2024 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జనవరి 6వ తేదీతో ముగుస్తుందని చిట్కుల్ గురుకుల వసతిగృహం ప్రిన్సిపాల్ ప్రమోద బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023–24 విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. జనవరి 6లోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 11న నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

రాయికోడ్(అందోల్): మండల పరిధిలోని కర్చల్, ఇందూర్ గ్రామాల్లో మండల పశు వైద్యాధికారి హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ గాలికుంటు వ్యాధి వ్యాప్తి, నివారణ, పశువుల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను ఈ సందర్భంగా ఆయన పశుపోషకులకు వివరించారు. ఆయా గ్రామాల్లో 560 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, పశుపోషకులు పాల్గొన్నారు.

ఆలయ ఆస్తులను కాపాడండి

పటాన్‌చెరు టౌన్: నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆలయ భూములు, స్థలాలను కాపాడాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహారెడ్డి బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం పూలమొక్కను బహూకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎల్‌ఓసీ అందజేత

నారాయణఖేడ్: మండల పరిధిలోని సంజీవన్‌రావుపేటకు చెందిన మనెమ్మ, ప్రేమ్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు సిఫారసుతో వారికి చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.50లక్షల చొప్పున ఆర్థిక సాయానికి సంబంధించిన ఎల్‌ఓసీలను ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బుధవారం బాధిత కుటుంబీకులకు అందజేశారు.

పకడ్బందీగా 'ప్రజాపాలన'



రామచంద్రాపురం: ఉస్మాన్‌నగర్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

- ఎమ్మెల్యే మాణిక్‌రావు
- కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

జహీరాబాద్: పకడ్బందీగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండల పరిధిలోని ఆనెగుంట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అర్హులైనవారందరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పజాపాలన కార్యక్రమాన్ని అర్హులైనవారు దరఖాస్తులు చేసుకోవాలని తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9, 10, 11వ వార్డుల్లో దరఖాస్తులను స్వీకరించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ రాములుగౌడ్, కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు శ్రీశైలం, మంజుల, చిట్టి, పీఏసీఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యామ్‌రావు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: మండల పరిధిలోని కొండాపూర్ స్కూల్ తండా, కాంజీపూర్, హంగిర్గా(బి) గ్రామాల్లో బుధవారం ప్రజాపాలనలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చాందీబాయి దరఖాస్తులను స్వీకరించారు. నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి, రమేష్ చౌహాన్, అవుటి శంకర్, కిషన్ నాయక్ రాథోడ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 9, 10 వార్డుల్లో కమిషనర్ మల్లారెడ్డి, మేనేజరు వెంకటశివయ్య కౌన్సిలర్లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.

ఝరాసంగం(జహీరాబాద్): మండలంలోని జునేగావ్, కంబాలపల్లితో పాటు పలు గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులను స్వీకరించారు. ప్రత్యేకాధికారి, ఏడీఏ భిక్షపతి, ఎంపీడీఓ సుజాత, మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్, సర్పంచ్ మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): మున్సిపాలిటీ పరిధిలోని 12, 13 వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైనవారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కౌన్సిలర్లు నాగరాజు, సురేష్, మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఈఈ వీరప్రతాప్, డిప్యూటీ ఈఈ కృష్ణమోహన్, కమిషనర్ తిరుపతయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ పాల్గొన్నారు.

మనూరు(నారాయణఖేడ్): మండల పరిధిలోని పుల్‌కుర్తి, రాయిపల్లి, బోరంచ గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీఓ షాజిలోద్దిన్, తహసీల్దార్ మల్లేశం, సర్పంచ్ రాంచందర్, మండల కోఆప్షన్ సభ్యుడు సలీం పాల్గొన్నారు.

వట్‌పల్లి(అందోల్): ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని మర్వెళ్లి, మేడికుందా, గౌతాపూర్, అందోల్ మండలంలోని అక్సాన్‌పల్లి, బ్రహ్మణపల్లి, డాకూర్, ఎర్రారం గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించారు.

మునిపల్లి(అందోల్): మండలంలోని బుదేరా, పోలకంపల్లి, గొర్రెగట్టు, పెద్దగోపులారం గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు కీర్తికుమారి, ఎంపీటీసీ బుర్కల పాండు అధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తెన్‌మొళి, అధికారులు పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని గంగారంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డీఓ రవీందర్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మధులత, తహసీల్దార్ అనిత, సర్పంచ్ నర్సింహులు, పాల్గొన్నారు.

పటాన్‌చెరు: మండల పరిధిలోని రుద్రారం, పాశమైలారం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ అర్హులైనవారికి దరఖాస్తులను పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీలు శ్రీశైలం, హరిప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ సుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ యాదయ్య, మాజీ సర్పంచ్ వెంకన్న పాల్గొన్నారు.

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 11, 12, 13 వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ నరసింహాగౌడ్, కమిషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్లు మంజులరెడ్డి, లావణ్య, శశిధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు యాదగిరి, మైపాల్ రెడ్డి, దాస్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్: దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



నారాయణఖేడ్: దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీపీ చాందీబాయి



ఝరాసంగం: దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



జోగిపేట: దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కొండాపూర్: గంగారంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్డీఓ రవీందర్‌రెడ్డి



పటాన్‌చెరు: దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

హామీలను అమలు చేయాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): ఎన్నికల కన్న ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నవాబుపేట, లచ్చిరెడ్డిగూడం, దొంతి, గుండ్లపల్లి గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన నిర్వహించారు. నవాబుపేట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనలో ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల కోసం తప్పకుండా సహకరిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఎంపీడీఓ భారతి, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఆర్ఐ కిషన్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



నవాబుపేటలో ప్రజల విజ్ఞప్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

కొనసాగుతున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

జిన్నారం(పటాన్‌చెరు): అర్హులైన ప్రతిఒక్కరికీ కేంద్ర సంక్షేమ పథకాలు అందాలన్నదే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశమని డీఎఫ్ఎస్ డైరక్టర్ జగ్జీత్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని బొంతపల్లి, వీరన్నగూడెం గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఎంపీడీఓ చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ కరుణాకరరావు, మండల వైద్యాధికారి మధుకర్, ఏఓ శ్రీనివాస్, సర్పంచ్‌లు మమతావేణు, నవీనశ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రత్యూష పాల్గొన్నారు.

సిద్దారెడ్డికి ఘన సన్మానం



మునిపల్లి(అందోల్): బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాల పనిచేస్తున్న సిద్దారెడ్డిని గెజిటెడ్ లెక్చరర్ అసోషియేషన్ ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ హిమాబిందు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దారెడ్డిని బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుధాకర్, అబ్బయ్య, మారుతి, ఉదయ్, ప్రసాద్, రమేశ్, సంజయ్, రవి, గ్రంథాలయ సిబ్బంది రమేశ్, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతల కోసం వేడుకోలు

శివ్వంపేట(నర్సాపూర్): ఆరు నెలల చిన్నారి గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతుందని ఏబీ గ్రూప్ రక్తం అవసరం ఉందని దాతల కోసం తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. మండల పరిధిలోని బిజ్లిపూర్ గ్రామానికి చెందిన 6 నెలల చిన్నారి చిత్ర గుండె సంబంధిత సమస్య రావడంతో తల్లిదండ్రులు హైదరాబాదులోని స్టార్ ఆస్పత్రిలో చేర్పించారు. ఏబీ బ్లడ్ గ్రూప్ అవసరం ఉందని దాతలు ఆదుకోవాల్సిందిగా పాప తండ్రి బాబు వేడుకుంటున్నాడు. మరిన్ని వివరాలకు పాప తండ్రి ఫోన్ నెంబర్ 99519 66689ను సంప్రదించగలరు.



చికిత్స పొందుతున్న చిన్నారి